సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
సోమవారం | 15 జనవరి 2024 | పేజీలు 10

# ఆనందోత్సాహాలతో సంక్రాంతి పండుగ జరుపుకోవాలి

## - జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు : కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజలు సంక్రాంతి పండుగని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో, సిరి సంపదలతో తులతూగుతూ ఉండాలని, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనం దంగా జరుపుకోవాలన్నారు. ప్రజలకు జిల్లా కలెక్టర్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారని, ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారన్నారు. సంక్రాంతి పండుగలో పొంగలి, పిండివం టలతో, పితృ దేవతలు, దేవుళ్ల పూజలతో, గో పూజలతో పండుగ ఎంతో ఆనం దంగా కొనసాగుతుందన్నారు. ప్రజలంతా మకర సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలన్నారు. ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ తెలిపారు.

# జగన్ పాలనంతా..
# చీకటి జీఓలు, కక్ష సాధింపులే!!

- రాష్ట్రంలో పండగ పూట ఉద్యోగుల్ని అంగన్వాడీలను రోడ్లపైకి నెట్టారు..
- చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి.. తన నైజాన్ని చాటుకున్నారు..
- వచ్చే సంక్రాంతికి జనం మెచ్చే పాలన ఉంటుంది - మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు..
- వైజాగ్ లో భోగి పండుగ నిర్వహణ.. భోగి మంటల్లో చీకటి జీఓలు..



**రాప్తాడు, మేజర్ న్యూస్ :** జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తన పాలనంతా చీకటి జీఓలు, కక్ష సాధింపులకే పరిమితమయ్యారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత పనుల నిమిత్తం వైజాగ్ లో ఉన్న ఆమె రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన చీకటి జీఓలను భోగిమంటల్లో వేసి నిరసన వ్యక్తం చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో అనేక జీఓల ద్వారా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. కేవలం ప్రజలతో మాత్రమే కాకుండా వారి పక్షాన నిలబడుతున్న ప్రతిపక్షాలను కూడా అణిచి వేసేందుకు దేశ చరిత్రలో

మిగతా 2లో

## జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో

# సంక్రాంతి సంబరాలు

## గ్రామీణ సంస్కృతి ఉట్టిపడేలా

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆర్ ఎన్ అమ్మిరెడ్డి , జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సంక్రాంతి అంటే ఇంటి ముందు అందమైన రంగవల్లులు, పిండివంటలు, చిన్నపిల్లల సందడి ఇవి మాత్రమే కాదు. పండుగ అంటే సంప్రదాయ దుస్తులు. పండుగ నాడు మహిళలు పట్టుచీర ల్లో మెరిస్తే.. మగవారు పంచెలతో అదరగొడతారు. ఇది సర్వసాధారణమే.. అయితే ఎప్పుడూ ఖాకీ దుస్తుల్లో ఉండే పోలీసులు పంచెలు కడితే అది కదా అసలు పండగంటే.



అనంతపురం జిల్లా పోలీసులు కూడా పట్టుబట్టలు కట్టుకుని సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. వారు ఖాకీ దుస్తులు వేసినా.. లాఠీ పట్టినా దొంగలకు దడ. నిత్యం ఖాకీ బట్టలతో తీరిక సమయం లేకుండా గడిపే పోలీసులకు పండుగ నాడు కూడా పనే ఉంటుంది. వారికీ తమ కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకుని ఆనందంగా ఉండాలని అనుకుంటారు. కానీ అందుకు వారికి సమయం దొరకకా అటువంటి ఆనందాలను మిస్ అవుతున్నారు. అయితే అనంతపురం జిల్లాలో పోలీసులు మాత్రం సంక్రాంతి సంబరాలు జరుపుకుని వారి కుటుంబాలతో ఆనందంగా గడిపారు. గ్రామీణ సంస్కృతికి దర్పణం పట్టే విధంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. జిల్లా పోలీస్

మిగతా 2లో

# ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు అందిస్తున్న వైసిపి ప్రభుత్వం

- వైసిపి ఇన్చార్జ్ సమావేశంకు భారీగా తరలివచ్చిన నాయకులు
- మెట్టు గోవిందరెడ్డిను 50వేల మెజార్టీతో గెలిపిస్తామన్న నాయకులు
- ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన మెట్టు గోవిందరెడ్డి



ప్రసంగిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని పార్టీ నాయకులు, ప్రజలు తూచా తప్పక పాటిస్తూ, నూతనంగా ఎన్నుకున్న ఇంచార్జ్ మెట్టు గోవింద్ రెడ్డి సమావేశంకు ఐదు మండలాల నుండి వైసీపీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో నాయకుల సమావేశం గౌని ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్టు గోవిందరెడ్డి పాల్గొని. కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు గత నాలుగున్నర సంవత్సరాల ప్రజల ముంగిటకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వమని ఆయన అన్నారు. రాష్ట్రం అభివృద్ధి తో పాటు రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకోసం అహర్నిశలు శ్రమిస్తూ, రాష్ట్ర ప్రజలకు, రైతులకు విద్యార్థులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నాపై నమ్మకంతో రాయదుర్గం వైసిపి ఇన్చార్జ్ గా నియమించడం ముఖ్యమంత్రికి శిరసా వహిస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడతానన్నారు. వైసీపీ నాయకులను ప్రజలను అందరిని కలుపుకొని గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని, పార్టీ నాయకులకు ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని ఆయన నాయకులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కార్యకర్తలు రాయదుర్గం ఇన్చార్జ్ మెట్టు గోవింద్ రెడ్డి కు గజమాలతో సత్కరించారు. అనంతరం నాయకులు ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి మెట్టు గోవిందరెడ్డిని వైసీపీ రాయదుర్గం ఇన్చార్జిగా నియమించడం వైసీపీ ఎమ్మెల్యేగా మెట్టు గోవిందరెడ్డి ను 50,000 పైచిలుకు మెజార్టీతో గెలిపిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. అనంతరం ఏపీఐసీసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, గౌని ఉపేందర్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు పాలాక్షి రెడ్డి, గౌని మహేందర్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో రాయదుర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామికి ఈవో నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండల నాయకులు, వైసిపి కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజలందరికీ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే యామిని బాల..



గార్లదిన్నె మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ ఎమ్మెల్యే యామిని బాల ఆదివారం సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యామిని బాల మాట్లాడుతూ... ఈ ప్రత్యేక సంక్రాంతి పండుగ మన సమాజంలో ఆనంద స్ఫూర్తిని పెంపొందించాలని, భోగి మంటల కాంతులు ప్రతి ఒక్కరి జీవితాల్లో భోగ భాగ్యాలు నింపాలని, సంస్కృతి సాంప్రదా యాలను మరువక అందరూ కలిసిమెలిసి సంతోషంగా ఈ పండగ జరుపుకోవాలని, ఈ ఏడా దైనా రైతులకు కలిసి రావాలని భగవంతుని మనసారా కోరుకుం టున్నాను ఆమె అన్నారు. ఈ మకర సంక్రాంతి సింగనమల నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో మరింత ప్రగతితో కూడిన మార్పును తీసుకురావాలని, పండుగ తెచ్చే సంబరాలతో తెలుగు లోగిళ్ళలో, ప్రతి ఇంటా ఆనందాల సిరులు వెల్లివిరియాలని మాజీ ఎమ్మెల్యే యామిని బాల ఆకాంక్షించారు.

## భోగిమంటల్లో భూ యాజమాన్య చట్టం ప్రతుల దహనం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో "ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టం (ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ,2023) చట్టం ప్రతులను ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సి మల్లికార్జున ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామంలో భోగి మంటల్లో ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ఈ చట్టం వలన స్థిరాస్తులు కలిగిన రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. చట్టం వల్ల వచ్చే సమస్యలను అధిగమించేందుకు స్థానిక కోర్టులకు వెళ్ళే అవకాశం లేదనీ,కేవలం హైకోర్టుకు మాత్రమే వెళ్ళవలసి ఉంటుందనీ తెలిపారు. అవినీతికి మారుపేరుగా ఉన్న రెవిన్యూ వ్యవస్థ ద్వారా వచ్చే సమస్యలను పరిష్కరించేందకు అదే రెవెన్యూ వ్యవస్థ అధికారులను ట్రిబ్యునల్ ఆధికారులుగా నియమించి వారే తీర్పులు వెల్లడిస్తారని పేర్కొనడం దొంగచేతికి తాళాలు ఇచ్చినట్లే అవుతుందన్నారు. కృష్ణంరెడ్డి పల్లి గ్రామంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి రామకృష్ణ ఆధ్వర్యంలో, మన్నేల గ్రామంలో ఐజి నగర్ , కక్కలపల్లి కాలనీ, సదాశివ కాలనీ ,ధర్మ బిక్షం కాలనీలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకటనారాయణ , సిపిఐ రాప్తాడు నియోజకవర్గ సహాయ కార్యదర్శులు సాకే నాగరాజు ,జి శ్రీకాంత్ ,రాప్తాడు మండల కార్యదర్శి . రవీంద్ర ,జిల్లా రైతు సంఘం నాయకులు నగేష్. వెంకటరాముడు, రామాంజనేయులు,పుల్లారెడ్డి, నల్లప్ప, రాజు, యుగంధర్, అక్కులప్ప,పాండు, నాగభూషణ. వెంకటేష్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించండి



రొళ్ల, మేజర్ న్యూస్ : ఒంటరి మహిళలు తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలని ఆర్డీటి ఎంపవర్మెంట్ ఉమెన్ డైరెక్టర్ విశాల్ పెర్రర్ సూచించారు. ఆర్డీటి భవనంలో ఒంటరి మహిళలు, సూపర్ మదర్స్ అనే అంశాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రొళ్ల మండలంలోని భర్తలను కోల్పోయిన మహిళలు పాల్గొన్నారు.ఆర్డీటి అండగా ఉంటూ వైద్య, విద్య, గృహాల నిర్మాణాలు, ఆర్థిక సాయం, ఆదాయం పెంచుకొనే మార్గాలు తదితర వాటిని అందిస్తామన్నారు. ఒంటరి మహిళలు మంచి ప్రవర్తన కలిగి సన్మార్గంలో మెలగాలని సూచించారు. అనంతరం రెండు నెలలకు సరిపడు ఆహార వస్తువులు అందించారు.ఈ కార్యక్రమం లో ఏటిఎల్ ఓబులేసు, ఎస్టిఎల్ బాలయ్య, సిబ్బంది వెంకటేష్, రవి, బాను, కీర్తి, ఒంటరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పెద్దన్న మృతి తీరని లోటు..

### – ప్రజా రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాములు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సిపిఎంఎల్ సీనియర్ నాయకులు, రజకుల కుల పెద్ద కామ్రేడ్ పెద్దన్న మృతి తీరని లోటని ప్రజా రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సి శ్రీరాములు



పేర్కొన్నారు. పెద్దన్న మృతి విషయం తెలుసుకున్న శ్రీరాములు ఆదివారం నగరంలోని ఆయన నివాసానికి వెళ్లి పెద్దన్న భౌతిక గాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కామ్రేడ్ పెద్దన్న పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మికుల హక్కుల కోసం సిపిఐ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. రజక సంఘం నాయకుడుగా కూడా రజకులకు ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి పోరాడే వారని కొనియాడారు. పెద్దన్న మృతి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు.

## జగన్ పాలనంతా.. చీకటి జీఓలు, కక్ష సాధింపులే!!

మొదటి పేజీ తరువాయి

ఎప్పుడు లేని విధంగా జీఓలు తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఓ-1 ద్వారా ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఎన్నోసార్లు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, జీఓలపై హైకోర్టు మొట్టికాయలు వేసినా ఈ ప్రభుత్వంలో మాత్రం కనీస స్పందన లేదని ఆమె విమర్శించారు. ఐదేళ్ల పాలనలో ఒక ఇసుక మీదే 40 వేల కోట్ల రూపాయలు దోపిడీ జరిగిందని ఆరోపణలు ఉన్నాయని ఇక మిగిలిన అంశాల మీద ఎంత దోపిడీ జరిగిందో ఊహించలేమన్నారు. కేవలం జగన్ రెడ్డి మాత్రమే కాకుండా.. ఆయన ఎమ్మెల్యేలు కూడా నియోజకవర్గంలో ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు గా మారి దోపిడీ చేశారని విమర్శించారు. రానున్న సంవత్సరంలోనైనా ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని... చీకటిలో మగ్గిపోతున్న తెలుగు ప్రజల జీవితాల్లో ఆనంద వెలుగులు నింపవలసిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. పాడిపంటలు, ధాన్యం రాశులు, చక్కని సంస్కృతి, సాంప్రదాయాల మధ్య సంక్రాంతి ఆనందాల్లో మునిగి తేలాల్సిన ఆంధ్రప్రదేశ్ ను జగన్ రెడ్డి రూ.10లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడన్నారు. రైతుల మెడకు ఉరితాళ్లు బిగించి.. గంజాయి, డ్రగ్స్ వంటి వికృత సంస్కృతిని తెచ్చి రాష్ట్ర యువత భవిష్యత్తును సర్వనాశనం చేశాడని విమర్శలు చేశారు. ప్రజల పక్షాన పోరాడుతున్న చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందారన్నారు. ఈ దుర్మార్గాలన్నీ ఈ భోగి మంటల్లో కాలిపోవాలని... రాష్ట్రాన్ని దుష్టపాలన నుండి విడిపించి... ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి పౌరుడు ముందుకు రావాలన్నారు. 2025 సంక్రాంతి పండుగను తెలుగు ప్రజలంతా సంతోషంగా గడుపుకోవాలంటే... ప్రజలు ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు వచ్చే సంక్రాంతి పండుగకు రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చంద్రబాబు పని చేస్తారని ఆమె అన్నారు.

## జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో గ్రామీణ సంస్కృతి ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు

మొదటి పేజీ తరువాయి

శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన సాంప్రదాయ సంక్రాంతి సంబరాలు అంబ రాన్ని అంటాయి. సంక్రాంతి సంబరాలను అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆర్ ఎన్ అమ్మిరెడ్డి , జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భోగి మంటలు వెలిగించారు. గాలి పటం ఎగుర వేశారు. హరిదాస్ ఆశీస్సులు పొందారు. అలంకరించిన ఎద్దుల బండి ఎక్కి రైతుల తరహా తోలారు. పోలీసు సిబ్బంది వేసిన ముగ్గులను పరిశీలించారు. ప్రతిభావంతుల్ని అభినందించారు. అనంతరం సాంప్రదా య ఆటలు ప్రోత్సహించడం లో భాగంగా డి.ఐ.జి, ఎస్పీ, డీఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు , మీడియా మిత్రులు గుండాట, చిల్ల కర్ర, తదితర ఆటలు ఆడారు. ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజా కర్రసాము ఆకట్టుకుంది. గంగిరెద్దుల విన్యాసాలు, చెక్కభజన, చిన్నారుల భరత నాట్యం, హరిదాసు కీర్తనలతో పోలీసు పరేడ్ మైదానం దద్దరిల్లింది. డి.ఐ.జి గారు చెక్క భజన బృందంతో కలసి చేసిన నృత్యం, కర్రసాము చూపరులను ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా డి.ఐ.జి గారు మాట్లాడారు. అనంతపురం రేంజ్ పరిధిలోని ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రేంజ్ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవించాలని... ముఖ్యంగా రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పోలీసులు తమ విధుల్లో నిత్యం బ్యుజీగా ఉంటారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల కాస్త ఉపశమనం కల్గి మరింత ఉత్తేజంతో మున్ముందు విధులు నిర్వర్తించే అవకాశం ఉందన్నారు. సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని... అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లకుండా సంక్రాంతి పర్వదినం ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, డీఎస్పీలు సి.ఎం గంగయ్య, జి.ప్రసాదరెడ్డి, మునిరాజా(ఏ.ఆర్), ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, సి.ఐ లు రెడ్డెప్ప, శివరాముడు, ప్రతాపరెడ్డి, ఆర్ ఐ లు హరికృష్ణ, రాముడు, పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర సభ్యులు సూర్యకుమార్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం సభ్యులు సాకే త్రిలోక్నాథ్ , సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, సరోజ , ఆర్ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల ప్రకటన కాదు.. పోస్టుల భర్తీకి వెంటనే చర్యలు తీసుకోవాలి

### – భోగిమంటల్లో ప్రకటన పేపర్లను దహనం చేసిన ఏఐవైఎఫ్ నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నాడు నేడు రేపు అంటూ ప్రకటనలకే పరిమితమై కాలయాపన జరుగుతున్న నేపథ్యంలో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు జల్లుతున్న రాష్ట్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా రేపు భోగి రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ను, డీఎస్సీ నోటిఫికేషన్ నేడు రేపు అంటూ వివిధ పత్రికల్లో వచ్చిన ప్రకటనలను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ అభ్యర్థుల తో కలిసి అనంతపురం బుక్కరాయసముద్రం మండలంలో భోగిమంటల్లో దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ అధ్యక్షులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పరిష్కరించడం లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విఫలం చెందారని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ, ఎన్నికల సమయంలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామ ని నిరుద్యోగులను నమ్మించి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.35 లక్షల పోస్టుల భర్తీ భర్తీ చేసిన పాపాన పోలేదని రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోన్ని ఖాళీ పోస్టుల శ్వేత పత్రం విడుదల చేయలని, అధికారంలోకి వచ్చి నిరుద్యోగ యువతరం మోసం చేశారని జాబ్ క్యాలెండర్ పేపర్లకే పరిమితమైన తప్ప ఆచరణలో ఏ విధమైనటువంటి ఉద్యోగాలు భర్తీ జరగలేదని డీఎస్సీ విషయంలో నిరుద్యోగ యువతరం మోసం చేసారని అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాపితంగా అనేక ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ముఖ్యంగా విద్య, వైద్య, ఆర్థిక శాఖలో ఖాళీ పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బి కే ఎస్ నాయకులు చందు, రాజేష్, ఖలేందర్, నూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పెద్దన్న మృతి బహుజన సమాజానికి తీరనిలోటు

### – రాష్ట్ర రజక జనసేవ సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవ సంఘం మాజీ అధ్యక్షులు, సిపిఐ ఎంఎల్ జనశక్తి నాయకుడు సి పెద్దన్న మృతి బహుజన సమాజానికి తీరని లోటని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో శ్రద్ధాంజలి ఘటించారు. పెద్దన్న కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఉండాలని ఆకాంక్షించారు. బలహీన వర్గాల బహుజన సమస్యలపై నిరంతరం పేద ప్రజల సమస్యలపై పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జన సేవా సంఘానికి రెండుసార్లు రాష్ట్ర అధ్యక్షుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు, అధ్యక్షుడిగా కొనసాగటం ఎంతో గర్వకారణం అన్నారు. పెద్దన్న లేని లోటు బహుజన సమాజానికి తీరంలోటని జూపూడి శ్రీనివాసరావు సంతాపం తెలియజేశారు.

# వైసిపి నాయకులతో మెట్టు గోవింద రెడ్డి ఆత్మీయ సమావేశం



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి భేదాలు లేకుండా అందరం ఐక్యంగా ఎన్నికల్లో పనిచేద్దామన్నారు. మనం కలిసి మెలిసి పనిచేసి పార్టీని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వెల్లడించారు. కార్యకర్తలు నాయకుల్లో నమ్మకం మనోధైర్యం ఆత్మవిశ్వాసం పెంపొందించే బాధ్యత తనదని పేర్కొన్నారు. రాయదుర్గంలో నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. ఎవరికి ఎవరిపై ఎలాంటి భేధాభిప్రాయాలు లేకుండా వచ్చే ఎన్నికల్లో పనిచేయల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.

# సంస్కృతులను కాపాడే సమాజం జనసేన పార్టీ సిద్ధాంతం

**- జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలం జక్కల్ చెరువు గ్రామపంచాయతీ నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో గుత్తి మండల, పట్టణ అధ్యక్షులు చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ అధ్యక్షతన నియోజకవర్గ సమన్వయకర్త వాసగిరి మణికంఠ ముఖ్య అతిథిగా, వీర మహిళల సహకారంతో "మన ఊరు - మన ఆట" అంటూ రంగ వల్లులు, పిండివంటలతో మహిళలకు ప్రత్యేక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ సంబరాలను పెట్టింపు ఉత్సాహంతో ముందుకు తీసుకువెళ్లాలి అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు వీర మహిళలతో ప్రత్యేకమైన రంగవల్లుల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాగయ్య రాయల్, గాజుల రాఘవేంద్ర కాపు సంక్షేమ సేన నాయకులు బుర్ర అఖిల్ రాయల్, కసాపురం నంద నిస్వార్థ జనసైనికులు దుర్గాప్రసాద్, మహేష్, రంగనాయకులు, సోము, గురు ప్రసాద్, కత్తులుగేరు అంజి, అమర్, మంజునాథ్, అనిల్ కుమార్ మరియు టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల ప్రజా సమస్యలపై గళ మెత్తడమే..

# భారత్ జోడో న్యాయ యాత్ర లక్ష్యం

**-న్యాయ యాత్ర సాఫీగా జరగాలని కాంగ్రెస్ శ్రేణుల ఆకాంక్ష**
**-మలి విడత జోడో యాత్ర విజయవంతం కావాలని**
**ఆదిత్యుని చెంత ప్రత్యేక పూజలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పదేళ్ల భాజపా పాలనలో ప్రజా సమస్యలపై పార్లమెంటు వేదికగా లేవనెత్తడానికి ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా పోయిందని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, సామాజిక న్యాయం లాంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్య పరచడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మలి విడత భారత్ జోడో న్యాయ యాత్ర కు శ్రీకారం చుట్టినట్లు ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జి పొడపాటి రామానాయుడు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు వడ్ల ఆంజనేయులు అన్నారు. అగ్రనేత రాహుల్ గాంధీ నిన్నటి దినం మణిపూర్ లోని తౌబాల్ జిల్లా నుంచి ప్రారంభించిన న్యాయ యాత్ర ఎలాంటి ఆటంకాలు జరగకుండా సాఫీగా జరగాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రసిద్ధ బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆధితునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సూర్యనారాయణ స్వామి మూలమూర్తికి శాస్త్రోక్తంగా పూజలు జరిపి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. పక్కనే కొలువైన మహాశివునికి కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్ రామానాయుడు, డిసిసి ఉపాధ్యక్షులు వడ్ల ఆంజనేయులు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. మోడీ నాయకత్వం లోని భాజపా పాలనలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, సామాజిక న్యాయం సక్రమంగా అందక దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్రమైన అవస్థలు పడుతున్నట్లు పేర్కొన్నారు. యావత్ ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను చట్టసభల్లో లేవనెత్తేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తే ప్రభుత్వం వారికి అవకాశం ఇవ్వకపోవడం దుర్మార్గమని విమర్శించారు. నియంతృత్వ, నిరంకుశ విధానాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్య పరిచేందుకు అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర చేపట్టినట్లు చెప్పారు. యాత్రకు మద్దతు ప్రకటించిన ఇండియా కూటమికి కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. కన్యాకుమారి నుంచి జమ్మూ కాశ్మీర్ వరకు సుమారు 4000 కి. మీ చేపట్టిన తొలి విడత భారత్ జోడో యాత్ర ప్రజల్లో మార్పులు తెచ్చినట్లు నాయకులు గుర్తు చేశారు. ఇటీవల, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అక్కడి ప్రజలు అధికారం కట్టబెట్టడమే ఇందుకు నిదర్శనంగా పేర్కొన్నారు. తూర్పు భారత్ నుంచి పశ్చిమ భారత్ కు సాగే జో డో న్యాయ యాత్ర 15 రాష్ట్రాల్లో, 100 లోక్సభ సెగ్మెంట్ ల మీదుగా సాగుతున్నట్లు తెలిపారు. కాలినడకన 110 జిల్లాలు, 100 లోక్సభ స్థానాలు,337 అసెంబ్లీ సెగ్మెంట్ లను 67 రోజుల్లో పర్యటించనున్నట్లు చెప్పారు. యావత్ ప్రజా చైతన్యమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర దిగ్విజయంగా , సజావుగా పూర్తి చేసుకోవాలని బూదగవి ఆధితున్ని కోరుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, ఉరవకొండ, వజ్రకరూర్ పార్టీ మండల కన్వీనర్లు ఇంద్రావతి ఓబులేసు, పందికుంట శ్రీకాంత్ వర్మ, నాయకులు దేవరాజ్, కుమారస్వామి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## భోగి పండుగను జరుపుకున్న మెట్టు గోవిందరెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలో ఆదివారం మెట్టు గోవిందరెడ్డి నివాసం దగ్గర భోగి వేడుకల్లో మెట్టు గోవిందరెడ్డి కుటుంబం పాల్గొని రాయ దుర్గం నియోజకవర్గ ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏపీఐఐసీ చైర్మన్ మరియు రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి నివాసంలో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మెట్టు గోవిందరెడ్డి దంపతులు, యువనేత మెట్టు విశ్వనాథ్ రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు, తదితరులు భోగి సంబరాల్లో పాల్గొన్నారు.

## నూతన సిఐకు సన్మానం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బాధ్యతలు చేపట్టిన సీఐ నాగార్జున రెడ్డిని అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్కు మండల టిడిపి నాయకులు విచ్చేసి సిఐని ఘనంగా సన్మానించారు. పూలమాలలు శాలువాలు వేసి ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, దాసరి చరణ్ గోపాల్, తాండ్ర విక్రమ్, రంగయ్య, నాగ శేఖర్, మధురాజు, గోపాల్, పరిమి చరణ్ శ్యామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన బిఆర్.నాయుడు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన జిల్లాలోనే బలమైన సామాజిక వర్గమైన వాల్మీకి బోయ, ప్రముఖ వ్యాపారవేత్త, బీసీ నాయకులు బిఆర్ నాయుడు ఆదివారం మంగళగిరి రాష్ట్ర జనసేన పార్టీ కార్యాలయం నందు పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆమంచి స్వాములు ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి కండువాతో ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ నాయుడు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో బిసి సామాజిక వర్గం బలంగా ఉందని, యువతి యువకులు పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీపై ఎంతో మక్కువతో ఉన్నారని త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన - టిడిపి కూటమి విజయ దంక మోగించడం ఖాయమన్నారు.

## వైసిపి కీడు తొలగాలి..

# ప్రజలకు మేలు జరగాలి

**- మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు**
**-ప్లకార్డులను భోగి మంటల్లో వేసిన టిడిపి నాయకులు**





**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వైసీపీ ప్రభుత్వం కీడు తొలగాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మేలు జరగాలని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆదివారం అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో సంక్రాంతి పండుగ భోగిమంటల వేడుకల్లో పాల్గొన్న కాలవ శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వం పెత్తందారి పోకడాలు, రాజకీయ హింస వంటి పలు అంశాలు తయారుచేసిన ప్ల కార్డులను భోగిమంటల్లో తెలుగుదేశం మండల నాయకులతో కలిసి మంటల్లో రికార్డులను వేశారు. అనంతరం ఆయన కాల్వ శ్రీనివాసులు ప్రసంగిస్తూ రాష్ట్రం అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలని, తెలుగుజాతికి స్వర్ణ యుగం రావాలని రావణకాష్ట వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజా సమస్యల కోసం ప్రతిక్షణం ఆరాటపడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులపై ఎదుర్కోలేని ఈ ప్రభుత్వం గద్ద దింపేందుకు ప్రజలు మమేకమై తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టేందుకు శ్రీకారం చుట్టాలని ప్రజలకు ఆయన కోరారు. అనంతరం రాయదుర్గం నియోజకవర్గం ప్రజలకు సంక్రాంతి పర్వదినాన రైతులకు ప్రజలకు భగవంతుని ఆశీస్సులు నిండా ఉండాలని సంక్రాంతి వేడుకల్లో ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఇంత ఆనందం వెల్లి విరియాలి : ఎమ్మెల్యే దంపతులు



గార్లదిన్నె మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారుడు సాంబశివరెడ్డి నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆలూరి సాంబశివరెడ్డి ఆదివారం ఒక ప్రకటన లో సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ సంక్రాంతి.. కనుమ పండుగలను శింగనమల నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని అభిలషించారు. ఈ మకర సంక్రాంతి నియోజక వర్గం లో ప్రతి ఒక్కరి జీవితాల్లో మరింత ప్రగతితో కూడిన మార్పును తీసుకురావాలని, పండుగ తెచ్చే సంబరాలతో తెలుగు లోగిళ్ళలో, ప్రతి ఇంటా ఆనందాల సిరులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ముఖ్యంగా రంగురంగుల రంగవల్లులతో ప్రతి ముంగిట ఆకర్షణీయమైన ముగ్గులు వేసి సంక్రాంతికి స్వాగతం పలికే మహిళలకు, నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులు, అధికారులుకు , కార్యకర్తలకు సంక్రాంతి శు భాకాంక్షలను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తెలియజేశారు.

## టిడిపి కార్యాలయంలో ముగ్గుల పోటీలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల టిడిపి కార్యాలయంలో భోగి సందర్భంగా ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు టిడిపి నాయకులు బహు మతులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ తెలుగు సాంస్కృతి సాంప్రదాయాలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోకూడదని సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గులు పోటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, నియోజకవర్గ వాల్మీకి సాధికార ఉపాధ్యక్షుడు కందుల ఓబుళపతి మండల తెలుగు యూత్ అధ్యక్షుడు అంకే ఆనంద్, పార్లమెంటరీ ఎస్టీ సెల్ గుజ్జుల వెంకటేష్ ,తెలుగు మహిళ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పెద్ద లక్ష్మమ్మ ,మండల తెలుగు మహిళ ఉపాధ్యక్షులు చిన్నమ్మ, చిట్టెమ్మ రామదాసు, గ్యాస్ శీనా తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ళ మండలంలోని సోమగట్ట గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమగట్ట గ్రామం వడ్డే కాలనీకి చెందిన ప్రజలు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. అన్నదానం కార్యక్రమం కూడ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రవికుమార్, రామకృష్ణ, బాబు, చౌడప్ప, హనుమంత రాయప్ప పాల్గొన్నారు.

## నల్లమాడలో భోగి సంకల్ప కార్యక్రమం

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడలో వైఎస్ ఆర్సిపిరాష్ట్రానికి పట్టిన పీడ అని, వారు కొత్తగా తెచ్చిన జీవోలను భోగి మంట ల్లో ఆహుతి కావాలి అంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు భోగి సంకల్పం కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మైలేశంకర్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన భోగిమంటల్లో ఏపీకి పట్టిన కీడు తొలగాలని, జగన్ రెడ్డి ఇచ్చిన హామీలలో నెరవేర్చని హామీ పత్రా లను భోగి మంటల్లో కాలుస్తూ కీడు తొల గాలి, ఏపీ వెలగాలి అని కోరుకోవటం జరి గింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి వికృత చేష్టలు, కక్షసాధింపులతో 2023వ సంవత్సరం రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడి పోయిందనీ, జగన్ రెడ్డిపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి, ప్రతిపక్షం గొంతు నొక్కేందుకు జగన్మో హన్ రెడ్డి తెచ్చిన చీకటి జీఓ-01తో యావత్ దేశమంతా ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసిందనీ అన్నారు. చీకటిలో మగ్గిపోతున్న తెలుగు ప్రజల జీవితాల్లో ఆనంద వెలుగులు నింపవ లసిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయు డు, పుట్ల రవీంద్ర , కె మంజూ రెడ్డి,పల్లపు ప్రతాప్ ,ఆటో కేశవ , పల్లపు శ్రీరాములు, మాజీ డీలర్ శంకర్,ఐ టి డి పి మహేష్ ,ఆటో బాషా,అగ్గి రాముడు, అమర్నాథ్ ,కిరణ్ కుమార్ ,మాజీ డీలర్ రాము, పల్లపు సాయి, కేశవ తదితరులు పాల్గొన్నారు.



## భారత్‌ని విశ్వగురువుగా నిలపడమే మోదీ లక్ష్యం..

**- పేదరిక నిర్మూలన కోసమే ఇన్ని సంక్షేమ పథకాలు**

**- వికసిత్ భారత్ సంకల్పయాత్రలో రమేష్ రెడ్డి వెల్లడి**



లేపాక్షి మేజర్ న్యూస్:-మండల పరిధిలోని కల్లూరు,నాయన పల్లి గ్రామ పంచాయితీ లలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమన్ని ఆదివారం నాడు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సెంట్రల్ సీడ్స్ బోర్డ్ మెంబర్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్నటువంటి నిధుల గురించి తెలిపారు. భారతదేశం 2047 సంవత్సరానికి ప్రపంచ దేశాలకు విశ్వగురువుగా ఎదగాలని సంకల్పంతో ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో పేదరిక నిర్మూలన జరగాలని,ప్రజలు అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకాలు ప్రజలు కు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసు కొనే ప్రయత్నమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర అని తెలిపారు. ప్రతి ఇంటికి ఉచితంగా నీరు అందించే విధంగా జల్ జీవన్ అనే కార్యక్రమాన్ని చేపట్టారని గ్రామపంచాయతీలో ఎటువంటి అమౌంట్ కట్టకుండా ఉచితంగా కొళాయి వేసే విధంగా వేల కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టారు. అదేవిధంగా నిరుపేదల కుటుంబాలలో ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షతో ఉచిత బియ్యాన్ని అందిస్తున్నారు అని తెలిపారు. ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తీసుకొచ్చిన ఘనత కేంద్ర ప్రభుత్వందే అని తెలిపారు. ప్రతి వ్యక్తికి ఐదు లక్షల రూపాయలు సంవత్సరానికి దేశంలో ఎక్కడికి వెళ్లినా ఉచితంగా వైద్యాన్ని అందించే విధంగా ఈ పథకాన్ని ప్రజలకు అందించారు. దేశ వ్యాప్తంగా సుమారు 600 పథకాలను ప్రజల కోసం తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ దే అని తెలియజేశారు .ప్రతి ఒక్కరూ అర్హులుగా ఉన్న ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వం పథకాలు ఉపయోగించుకొవలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి ,ఈవో ఆర్ డి శివన్న ,హెల్త్ డిపార్ట్మెంట్ సుబ్రహ్మణ్యం, జిల్లా నాయకులు బాబు ప్రసాద్, గోవింద్ రెడ్డి, విశ్వకర్మ కోఆర్డినేటర్ కేఎల్ బద్రి ,మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం, మండల నాయకులు అమర్ ,మూర్తి, శివ పంచాయతి సెక్రటరీ సచివాలయ సిబ్బంది,గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం భోగిమంటలో దహనంకాక తప్పదు

**- భోగి మంటల్లో జగన్ చిత్రపటం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల జీవోలను దహనం చేసిన పెండ్యాల శ్రీలత**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఈ భోగి మంటలకే వైసిపి ప్రభుత్వం దాహనం కాక తప్పదని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత హెచ్చరించారు. నగరంలోని జనసేన పార్టీ మహిళా కార్యాలయంలో ఆదివారం భోగి పండుగను పురస్కరించుకొని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత భోగిమంటలు ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటంతో పాటు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల జీ.వోలను దహనం చేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి మోసపూరిత హామీలతో తాను చెప్పిన హామీలలో 10% కూడా నెరవేర్చకుండా ప్రజలను గత ఐదు సంవత్సరాల నుండి మోసం చేశాడన్నారు. రాష్ట్రానికి రాజధాని లేదు, రోడ్డు రవాణా వ్యవస్థ అంతంత మాత్రంగానే ఉందని ఇక ఇళ్ల నిర్మాణం పేరు గొప్ప ఊరు దిబ్బ అనే విధంగానూ ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని ఆ విషయాన్ని మరిచి నిరుద్యోగులను నిలువునా ముంచేసాడని ఇక అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వర్గాల ప్రజలను నడిరోడ్డుకు లాగాడని రాష్ట్ర అభివృద్ధి వైకాపా ప్రభుత్వ హయాంలో పూర్తిగా దెబ్బతినిందని అందువల్లనే ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని ఈ ప్రభుత్వం ఈ భోగిమంటల్లో దహనమైపోవాలని ఈ జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని ఈ ప్రభుత్వం తీసుకున్న ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఈ భోగిమంటల్లో వేసి దహనం చేయడమైనదన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో విజ్ఞులైన ప్రజలు జనసేన టిడిపి ఉమ్మడి పార్టీలకు ఓటు వేసి ప్రజా ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య ప్రయోజనాల కోసం.. బీసీలు సంఘటితం కావాలి

**- బలమైన వ్యక్తిత్వంతోనే రాణించగలం**

**- బిసి సదస్సులో టిడిపి ఇన్చార్జి కందికుంట వెంకటప్రసాద్**



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎన్జీవో హోమ్ లో ఆదివారం ప్రస్తుతం బీసీలు ఎదుర్కొంటున్న సమ స్యలపై రౌండ్ టేబుల్ సమావేశం చింత నాగరాజు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో టిడిపి ఇన్చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ఆత్మగౌరవంతో తలెత్తుకొని మానసి కంగా బలమైన వ్యక్తి త్వంతోనే వ్యక్తి రాణిం చగలరని, అందుకు ప్రతి బలహీన వర్గానికి చెందిన వ్యక్తి సిద్ధమ వ్వాలని పిలుపు నిచ్చారు. బీసీల ప్రయోజనాలు సాధిం చుకోవడానికి ప్రతి బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి త్యాగా లకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న బత్తల వెంకటరమణ మాట్లాడుతూ పార్టీల కతీతంగా బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులు చట్టసభలకు ప్రాతినిధ్యం వహిం చడానికి ఎన్నికల బరిలోకి దిగుతారో వారిని మనం సమర్థిం చాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ జనాభా దామాషా పద్ధతి ప్రకారం చట్టసభలలో బీసీలకు తగిన రిజర్వే షన్లు కల్పించా లని, రాజ్యాధికార కోసం అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. బిజెపి వెంకటేష్ మాట్లాడు తూ ఇటీవల కాలంలో బీసీలను ఉత్సవ విగ్రహా లుగా మారు స్తున్న ప్రస్తుత రాజకీ యాలను మనం ఎదుర్కోవడానికి సిద్ధం అవ్వాలని పిలుపు నిచ్చారు. బీసీ సంఘం నాయకుడు బిసి పెద్ద న్న బడుగు బలహీన వర్గాల ఆర్థిక స్వాతం త్రమే భరతజాతి అభివృద్ధి అని తన కుల జనులకు పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో పెద్ద ఎత్తున వివిధ రాజకీయ పార్టీలు మేధావులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులుగా నారా యణ, రామమోహన్, భాస్కర్, ఎన్ ఆర్ శ్రీనివాసులు, భోజనం శ్రీనివాసులు, ముని స్వామి, శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ సంఘాల ప్రతినిధిగా నబి రసూల్, వివిధ ప్రజా సంఘాల నాయకులు బీసీ గోవిందు, జేవి రమణ , ప్రసాదు, హరి ,శీనా గోవర్ధన రమణ రామ చంద్ర తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని తమ వర్గ ప్రయోజనాల కోసం పెద్ద ఎత్తున తమ బలమైన అభిప్రా యాన్ని తెలియ జేశారు.

## గుర్తుతెలియని శవం లభ్యం..

నల్లమాడ, మేజర్ న్యూస్ :
మండల పరిధిలోని గూడమేకలపల్లి వద్ద ప్రధాన రహదారిలో ప్రక్కన ఉన్న పాడుబడ్డ పిల్లిగుండ్ల బావిలో గుర్తు తెలియని శవం గ్రామస్తులు రాత్రి 7 గంటల సమయంలో కనుగొన్నారు. శవం దుర్వాసన రావడంతో గ్రామస్తులు రోడ్డుపైన వెళ్తున్న పాదాచా రులు వాహనదారుల బావిలోకి చూడడంతో శవం కనపడడంతో శవం బోర్ల పడి ఉందని, 40 సంవ త్సరాల వ్యక్తిని హత్య చేసి, చేతులకు తాళ్ల తో కట్టి బావిలో పడ వేసి ఉన్నట్లు గ్రామ కథనం. హత్యకు గల కారణాలు, వివ రాలు తెలియాల్సి ఉంది.

# సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ప్రజలందరికీ, ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గం ప్రజలందరికీ ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుజాతి సగర్వంగా జరుపుకునే అచ్చమైన తెలుగు పండగ సంక్రాంతి అని రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు వాకిలన్నీ పండగ శోభాయమానంతో కళకళలాడుతూ అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడేలా ఈ పండుగ అందరికీ శుభాలను చేకూర్చాలని పండగ సందర్భంగా బంధువులు, మిత్రులు, ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండి ఆనందంగా ఉండాలని వారికి ఆర్థికంగా కలిసి రావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో బడుగు బలహీన, పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాల రూపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టడానికి ఎంతో కృషి చేస్తున్నారని ఈ సంవత్సరం కూడా సంక్షేమ ఫలాలు అందరికీ చేరి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ అభివృద్ధిలోకి రావాలని ఆయన కోరుతూ ప్రతి ఒక్కరికి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉరవకొండ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే విశ్వ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఆదివారం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి ఉరవకొండ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పల్లెల పండుగ, రైతుల పండుగ, మన అక్కచెల్లెమ్మల పండుగ, మన సంస్కృతిని, సంప్రదాయాలను చాటిచెప్పే అచ్చ తెలుగు పండుగ అని అభివర్ణించారు. ఈ సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. ఈ మకర సంక్రాంతి నియోజకవర్గ ప్రజల జీవితాల్లో అభివృద్ధితో కూడిన మార్పును తీసుకురావాలని దేవుడిని కోరుకుంటున్నట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పుత్రికోత్సాహం..

## – తండ్రి, కుమార్తెకు సన్మానం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: బిడ్డ జన్మించిన నాటి కన్నా..ఆ బిడ్డ గొప్ప తనాన్ని జనులు గుర్తించిన నాడు ఆ తండ్రి ఆనందం వర్ణనాతీతమణి.. ఓ పద్య కారుడు వాక్కు సాకా రమైన సంఘటన మండల కేంద్రంలో నెలకొంది. ముదిగుబ్బలోని సామాన్య కుటుం బంలో జన్మించి తన దీక్ష దక్షతలతో ఎస్సైగా ఎంపికైన లహరిని, ఆమె తండ్రి గురు ప్రసాద్ ను ఆదివారం పదో తరగతి చెందిన గురు ప్రసాద్ స్నేహితులు సంక్రాంతి పర్వదినాన స్థానిక శాంతి ఆనంద పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ప్రతి తండ్రి తన బిడ్డల ఉన్న తి కోసం ఎంతో శ్రమిస్తారని తండ్రి ఆశా సాధన కోసం బిడ్డలు కృషిచేసి సమాజంలో ఉన్నత స్థానం పొందిన ఆ తండ్రి ఆనందం వర్ణించలేనిదని సన్మా నించిన వారు తెలిపారు. క్రమశిక్షణ విధి నిర్వహణ పట్ల నిబద్ధత చాటి భవిష్య త్తులో లహరి మరిన్ని ఉన్నత శిఖరాలు చేరు కోవాలని వారు ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో గురు ప్రసాద్ స్నేహితులు డాక్టర్ బొగ్గు సురేష్, కిషోర్, చంద్ర నాయక్, చంద్రమోహన్, హుస్సేన్, మహేష్, ప్రసాద్, జగన్మోహన్ రెడ్డి, సాగర్ రెడ్డి, ముస్కిన్ వల్లి, రమేష్ బాబు, రజనీకాంత్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప అఖండ జ్యోతి పూజలు

ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి అతి సమీపంలో ఎం.కొత్త పల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్ప స్వామివారి దేవస్థానంలో ఆది వారం భక్తిశ్రద్ధాలతో అఖండ జ్యోతి దర్శనం పూజలు నిర్వహిం చినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు తెలిపారు. అంతకు ముందు ప్రథమ పూజి తుడు వినాయక స్వామి, సుబ్రహ్మణ్యం స్వామివారికి అర్చన పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం శ్రీఅయ్యప్ప స్వామివారి మూల విరాట్ విగ్రహానికి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషే కాలు, పుష్పఅ లం కరణ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి 18 దీపాల నీరజనం,18 కేజీల కర్పూరం జ్యోతి దర్శనం భక్తిశ్రద్ధ లతో నిర్వహించగా, అఖండ జ్యోతి దర్శనం కోసం విచ్చేసిన వంద లాది మంది భక్తులకు దాతలు ఉత్తమరెడ్డి, టైలర్ రాము, హోటల్ రుద్రారెడ్డి కుటుంబ సభ్యులతో కలసి తీర్థప్ర సాదాలు అందజేశారు.



# తెదేపా అధికారం చేపట్టాక ప్రజలకు గుర్తిండేలా పాలన అందిస్తాం

## – తలుపులలో 50 కుటుంబాలు తెదేపాలో చేరిక

## – టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్

కదిరి, మేజర్‌న్యూస్ : వచ్చే ఎన్నికలలో కచ్చితంగా తెదేపా పార్టీ గెలుపొందడం ఖాయమని, అలాగే నియోజకవర్గంలో సైతం భారీ మెజార్టీతో గెలుపొందుతామని తాము అధికారంలోకివచ్చాక నియోజకవర్గ ప్రజలకు శాశ్వితంగా గుర్తుంచుకొనేలా పాలన అందిస్తామని కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కందికుంట నివాసంలో తలుపుల మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీలోని పూలబజారులోని వైసీపీకి చెందిన 50 కుటుంబాలు వారు ఇన్‌చార్జ్ కందికుంట సమక్షంలోకి పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి కందికుంట ఆహ్వానించారు. అనంతరం మీడియాతో ఇన్‌చార్జ్ కందికుంట మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉంటేనే సాధ్యమని, మళ్లీ సంక్షేమం,అభివృద్ధితో రాష్ట్రం ముందుకు సాగుతోందని అన్ని వర్గాల ప్రజలు భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం మరో 90రోజుల పాటు సమయం ఉందని, తదుపరి తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎన్నికల



సమయంలో పార్టీలోకి చేరడం ఒక ప్రత్యేకత ఉందని, ఇది ఓ ట్రెండ్ ను సృష్టిస్తోందని పేర్కొన్నారు. గతంలో తాము జొన్నా సూర్యనారాయణ ఎమ్మెల్యే పోటీ చేసిన సమయంలో విన్పిచాయని, కానీ నేడు పునరావృతం అవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ఉందనడానికి నిదర్శనమని, నాయకుడు అనే వారు గొంతెత్తి అరిస్తేనో.. మైక్ పట్టుకొని తిడితేనో గొప్పోళ్లు కాదన్నారు. నాయకుడు ప్రజల మనసు చూరగొనాలని, ప్రజలను ఆదరించే గుణం ఉండాలని తెలిపారు. అప్పుడే ప్రజాస్వామ్యంలో నాయకుడు రూపాంతరం చెందతారని తెలిపారు. రానున్న ఎన్నికలలో పార్టీలోకి చేరిన వారు గెలుపుకోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తలుపుల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

లేపాక్షి మేజర్ న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్రేశ్వర ఆలయాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 16వ తేదిన సందర్శించనున్నారు. ప్రధానితో పాటు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి,రాష్ట్ర గవర్నర్ నజీర్‌అహమ్మద్, కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ రానున్నట్టు సమాచారం.ఈ కార్యక్రమ నిర్వహణ కోసం ఆదివారం ఉదయం నుండి అధికారులు లేపాక్షిలో సుడిగాలి పర్యటన చేసారు.నంది విగ్రహం సమీపంలో మూడు హెలిప్యాడ్ ల ఏర్పాటుకు స్థల పరిశీలన చేసారు.ఈ ఏర్పాట్ల ను జిల్లా కలెక్టర్ అరుణ్బాబు, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డియస్పీ కంజాక్షన్ లు పరీక్షించారు. అదేవిధంగా ఆలయంలోని పరిసరాలు తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీసారు. అనంతరం సాయంత్రం ఏపి టూరిజంలో జిల్లా, మండల స్థాయి



అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు సమీక్షించి దిశనిర్దేశం చేసారు.

# ఏపి బాగు పడాలంటే జగన్ దిగిపోవాలి

## – భోగి మంటల్లో చీకటి జివోలు వేసి తగుల బెట్టిన తెలుగు తమ్ముళ్ళు

మడకశిర మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్రం , ప్రజలు సుఖ శాంతులతో తులనాడాలి అంటే సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గద్దె దిగిపోవాలని తెలుగు తమ్ముళ్ళు ఆకాంక్షిం చారు. పార్టీ అధిష్టానం , నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి ఆదేశాలతో ఆదివారం భోగి పండుగ పురష్కరించుకొని వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి ఎన్నో చీకటి జీవోలు తీసుకొచ్చి విపక్షాలను, ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసారని ఆరోపించారు. జీవో నెంబర్ 1, నారా చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు బనాయించడం, అంగన్వాడి ఉద్యోగస్తులపై ఎస్మా చట్టం ప్రయోగం తదితర చీకటి జీవో కాపీలను భోగి మంటల్లో వేసి తగుల పెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప , గ్రామీణ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు మనోహర్ , సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్ సాబ్, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్లు సుబ్బరాయుడు, నరసింహారాజు, కౌన్సిలర్ ఉమాశంకర్ , క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, మీడియా కోఆర్డినేటర్ రవికుమార్, సీనియర్ నాయకులు సన్నీ రప్ప,



తెలుగు యువత అధ్యక్షుడు తిమ్మరాజు, అక్కంపల్లి బాబన్న, పాణిజ్య విభాగం అధ్యక్షుడు కట్టా కిషోర్ , డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, రిటైర్డ్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జున, మార్కెట్ బాబు, నాగరాజు, గంగాధర్, సోము ,రమేష్, శంకర్, రంగనాథ్ పాల్గొన్నారు.

# అరాచక పాలన పోవాలి

## – బోగి మంటల్లో జీఓ ప్రతులు దహనం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్రానికి పట్టిన కీడు తొలగాలంటూ మం డల కేంద్రములోని బస్టాండు కూడలిలో మండల కన్వీనర్ రాజశేఖర్ బోగీ మంట లలో వేసి దహనం వేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అని కార్య కర్తలతో కలిసి నినాదిం చారు. ఆయ న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మోసపూరిత హామీలతో ప్రాజనికం ను మభ్య పరిచి అదిలం ఎక్కా రని, ఇచ్చిన హామీలలో 85 శాతం నెరవేర్చకుండా కాల యాపన చేస్తూ అంగ న్వాడీ లపై ఎస్మా ప్రయోగం దుర్మార్గపు చర్యని తెలిపారు. జలగాసురుడి నుండి రాష్ట్రాన్ని విముక్తి చే యాలని ఆ భగవం తుణ్ణి కోరుకుం టున్నట్లు తెలిపారు. నాగరాజు, సతీష్, గుత్తా ప్రసాద్,



చంద్రా. లక్ష్మి నారాయణ, రమేష్, కిరణ్, నాగిరెడ్డి, కరుణా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో ప్రజా రంజక ప్రభుత్వం రాబోతోంది

**-వైసిపి ప్రభుత్వం తెచ్చిన ప్రజా వ్యతిరేక జీవోల ప్రతులను భోగిమంటల్లో దహనం**

**-రాష్ట్రం బాగుండాలంటే బాబు మళ్లీ రావాలి**



**ధర్మవరం మేజర్ న్యూస్** రాష్ట్రంలో విధ్వంసకర అరాచక పాలన కొనసాగుతోందని వైసీపీ ప్రభుత్వం పై టిడిపి నాయకులు, ఇరుచుకుపడ్డారు. నాలుగున్నర ఏళ్లుగా వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్మవరం నియోజకవర్గ టీడీపీ నాయకులు వైసిపి ప్రభుత్వం తెచ్చిన ప్రజా వ్యతిరేక జీవోకాఫీలను, చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేసిన ఎఫ్ఐఆర్ ప్రతులను గాంధీనగర్ సర్కిల్లో భోగిమంటల్లో దహనం చేశారు. సైకో పోవాలి- సైకిల్ రావాలని అనే నినాదాలతో గాంధీనగర్ సర్కిల్లో హోరెత్తించారురాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ధర్మవరం నియోజకవర్గ తెదేపా అభ్యర్థి పరిటాల శ్రీరామ్ సూచనలననుసరించి ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో గల గాంధీనగర్ సర్కిల్లో భోగిమంటల కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రం బాగుండాలంటే మళ్లీ బాబు రావాలి అనే నినాదాలతో తెదేపా శ్రేణులు గాంధీనగర్ సర్కిల్ లో హోరెత్తించారు ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అవినీతిలో కూరుక పోయిందని,రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా రంజక ప్రభుత్వం రాబోతుందని తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు రాబోతున్నారని తెదేపా నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, పరిచే సుధాకర్, భీమినేని ప్రసాద్ నాయుడు, కొత్తపేట ఆది, కత్తుల బాబ్జి, బొట్టు కృష్ణ, కత్తుల సునీత, గరుగు వెంగప్ప, రాంపురం శీన, పోతుకుంట రవి, చిగిచెర్ల రాఘవరెడ్డి, వరదరాజులు, దలవాయి కుల్లాయప్ప, ముచ్చు రామికృష్ణ, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక మరింత అభివృద్ధి దిశగా సాగాలి

**-రామగిరి మండల టిడిపి నాయకులు**



**రామగిరి మేజర్ న్యూస్:** సూర్య దినపత్రిక మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి అని కోరుకుంటున్నట్లు రామగిరి మండలం టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండల టిడిపి కార్యాలయంలో సూర్య నూతన క్యాలెండర్ 2024 ను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్తవాలకు ప్రతిరూపమే నేటి దినపత్రిక సూర్య అని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ వారి సమస్యలను దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్లి వాటి పరిష్కారమే లక్ష్యంగా చొరవ తీసుకోవడం అభినందనీయమని వారు తెలిపారు. అలాగే సూర్య యాజమాన్యం బ్రాంచ్ మేనేజర్ లక్ష్మీనారాయణ , రామగిరి పాత్రికేయుడు మధుసూదన్ గౌడ్, పాత్రికేయులకు వారు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, రైతు సంఘం అధ్యక్షులు హక్కులప్ప, ఎంపీటీసీ శ్రీనివాసులు, టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, రాప్తాడు బిసి సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్, గుర్రం శ్రీనివాసులు, రఘురాములు ,రమేష్ రమణయ్య సత్తి తదితరులు పాల్గొనడం జరిగింది.

## రైళ్లల్లో తనిఖీలు నిర్వహించిన జిఆర్పి పోలీసులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం రైల్వే జంక్షన్ లో వచ్చే ప్రతి రైలును ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధర్మవరం జిఆర్పి రైల్వే పోలీసులు, జిఆర్పి సిఐ నాగరాజు ఆధ్వర్యంలో రైతుల భోగిలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 22న అయోధ్యలో రాముని ప్రతిష్ట ఉన్నందున పగటిబందీగా ఎటువంటి సంఘటనలు జరగకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా భోగి సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా కూడా రైల్వేటేషన్లోని పార్సల్ సర్వీస్ కార్యాలయం కూడా క్షుణ్ణంగా వారు పరిశీలించారు. రైళ్లల్లో ప్రయాణించే ప్రయాణికుల దగ్గర గల లగేజ్ను కూడా తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ అనుమానాస్పద వ్యక్తులు ఉంటే వారి ద్వారా వివరాలను కూడా సేకరించడం జరుగుతుంది. జి ఆర్ పి పోలీసులను ఈ కార్యక్రమాల పండుగ వేడుకలు, జనవరి నెల వరకు ఈ తనిఖీలు తప్పనిసరిగా నిరంతరం ఉంటాయని జిఆర్పి.సి ఐ. నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపి కుమార్ తో పాటు జిఆర్పి సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా పక్షపాతి మన జగనన్న

**- మంత్రి ఉషశ్రీ చరణ్**



**రొద్దం, మేజర్ న్యూస్ :** మహిళలకు సముచిత స్థానం కల్పించి మహిళా పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి పెనుకొండ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. ఆదివారం రొద్దం మండలంలోని పలు గ్రామాలలో ఆమె పర్యటించారు. ప్రతి గ్రామంలోనూ మంత్రిని చూడటానికి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శేషాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన సభలో ఆమె ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం సమానంగా పాలన అందిస్తున్నారని కొనియాడారు.. రాబోయే ఎన్నికల్లో అందరూ సైనికుల్లా పనిచేసి జగనన్న ని మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మ అక్కులప్ప ఎంపీపీ చంద్రశేఖర్, కలిపి శ్రీనివాసులు బి నారాయణ రెడ్డి, సి నారాయణ రెడ్డి, కన్వీనర్ తిమ్మయ్య, జెట్టి మారుతీ రెడ్డి, జెట్టి అంజిరెడ్డి,ముఖ్య నాయకులు, రాజారెడ్డి పుష్పం సుధాకర్ రెడ్డి, వి మహేష్ రెడ్డి, వై లక్ష్మీనారాయణ రెడ్డి, ఎన్ నారాయణరెడ్డి, వినయ్ రెడ్డి, పాల్గొన్నారు.

## గోనుగుంట్లచే యువతరం క్యాలెండర్లు విడుదల



**ధర్మవరం మేజర్ న్యూస్..** గోనుగుంట్ల సూర్యనారాయణ యువతరం అభిమానులు ముద్రించిన క్యాలెండర్లను మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో నంద నాయక్ ,నారా గంగాధర్ నాయుడు,బోయపాటి అనిల్ చౌదరీ,చిరంజీవి నాయక్, నిరంజన్ రెడ్డి, మురళి, సాయి,పవన్ కళ్యాణ్ చంద్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువదలం నాయకులు మాట్లాడుతూ తాము ముద్రించిన క్యాలెండర్లను తమ అభిమాన నాయకుడు గోనుగుంట్ల సూర్యనారాయణ ఆవిష్కరించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చింది అన్నారు.

## ఘనంగా మోహిని అవతార వేడుకలు

**- ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో భోగి పండుగ వేడుకల్లో సందర్భంగా ఆదివారం సాయంత్రం స్వామివారు మోహిని అలంకరణ ఉత్సవ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం ఆలయ ఈవో వెంకటేశులు, శాశ్వత ఉభయ దాతలు గంజికోట శ్రీధర్ బాబు కిషోర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు, కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్లు స్వామివారిని పట్టు వస్త్రాలతో వివిధ పూలమాలతో చక్కగా అలంకరించిన వైనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ ఈవో ఆలయ చైర్మన్ చేతుల మీదుగా దాతలను ఘనంగా సత్కరించారు. చెన్నకేశవ నామ స్మరణ నడుమ స్వామి వారు పట్టణ పురవీధులలో మంగళ వాయిద్యాలు తో ఊరేగించారు. అన్నమయ్య సేవామండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన సంకీర్తనలు అందరినీ ముగ్ధుల్ని చేశాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కుండా చౌడయ్యతో పాటు ఆలయ డైరెక్టర్లు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు



**రాప్తాడు, మేజర్ న్యూస్ :** మండలంలో ప్రజలు భోగి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పల్లెలు, పట్టణాల్లో భోగి మంటల కాంతులు విరజిమ్మాయి. తమ కష్టాలను తొలగించాలని ప్రజలు అగ్ని దేవుడిని ప్రార్థించారు. తెల్లవారుజాము నుంచే భోగి మంటలతో ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేస్తూ చిన్నాపెద్దా తేడా లేకుండా సందడి చేశారు. చిన్నారులు వేసిన ముగ్గులు ఆహూతులను అలరించాయి.

## ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ సత్య సాయి జిల్లా చిన్న మొత్తాల పొదుపు సంఘం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉమ్మడి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా చిన్న మొత్తాల పొదుపు సంఘమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు అధికార పూర్వకంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు కమిటీని విడుదల చేస్తూ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా భీమశెట్టి కృష్ణమూర్తి-ధర్మవరం, కార్యదర్శిగా శ్రీనివాసులు- హిందూపురం, కోశాధికారిగా చలపతి- కదిరి, ఉపాధ్యక్షులుగా పని రాజ్, కట్ట వెంకటేష్ శెట్టి, నాగభూషణం, ప్రభాకర్ గుప్తా తో పాటు 15 మంది సభ్యులను ఎన్నుకోవడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పొదుపు సంఘం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

**-ఏర్పాట్లను పరిశీలించిన బిజేపి రాష్ట్ర ఉపాధ్యాక్షులు, జిల్లా అధ్యక్షులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఈ నెల 16న రాష్ట్ర పర్యటనకు రానున్న భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి పర్యటనను విజయవంతం చేద్దామని సత్యసాయి జిల్లా బిజేపి అధ్యక్షులు జిఎం శేఖర్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. వారు ప్రధాన మంత్రి పర్యటనను పురస్కరించుకొని నాసన్ అకాడమిలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ మాట్లాడుతూ ఈ నెల 16న నాసన్ సంస్థ ప్రధాన మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తారని, మొదటి దశలో రూ.900కోట్ల వ్యయంతో 500ఎకరాలలో 16నెలల కాలవ్యవధిలో ఈ సంస్థను నెలకొల్పడం జరుగుతావుందని, దీనిలో ఐఎఎస్, ఐపిఎస్, ఐఆర్ఎస్, జిఎస్టీ అధికారులకు తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అకాడమి వల్ల ప్రత్యేక్షంగా 5వేల మందికి, పరోక్షంగా వేలాది మందికి ఉపాధిని కలుగుతుందని, ఆంధ్రప్రదేశ్ అభివృద్దిలో భారతీయ జనతా పార్టీ పాత్ర అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. ప్రధాన మంత్రి కూడా ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ఎక్కువగా నిధులు మంజూరు చేయడంతో పాటు సంస్థను నెలకొల్పడంలో చొరవ చూపినందుకు రాష్ట్ర ప్రజల తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రపంచంలోనే అత్యదిక సాంకేతిక విలువలతో ఈ అకాడమిని నెలకొల్పడం జరుగుతూ వుందని, మూసోరి అకాడమి తరువాత అతిపెద్ద అకాడమి అని రాష్ట్ర ఉపాధ్యాక్షులు విష్ణువర్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు పార్థసారథి, సుదర్శన్, చంటితో పాటు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి పాల్గోన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ప్రజలకు పట్టిన కీడు తొలగిపోవాలి

## – మాజీ శాసనసభ్యులు మద్దనకుంట ఈరన్న



మడకశిర మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ప్రజలకు శని లా పట్టిన కీడు ఈ భోగి మంటల్లో కాలిపోయి వైదొలిగి పోవాలని మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న ఆకాంక్షించారు.కీడు తొలగాలి ఏపీ వెలగాలి అన్న సంకల్పంతో ఆదివారం భోగి పండుగను పురస్క రించుకుని పట్టణంలోని పాత పోస్టాఫీసు ఎదురగా వుంటున్న పార్టీ కార్యాలయం ముందు ఈరన్న ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కూడి భోగి మంటలు వేసి అందులో రాష్ట్ర సమస్యల ఫోటోలు, జగన్ రెడ్డి అబద్ధపు హామీలు, జగన్ దారుణాల ఫోటోలను మంటల్లో వేసి తగలబెట్టి భోగి సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్బంగా ఈరన్న మాట్లాడుతూ రాష్ట్రం లో ఆరాచక పాలన పోయి మరలా రామరాజ్య టడిపి పాలనతో తిరిగి పూర్వ వైభవం తో వెలుగులు నిండాలని పేర్కొన్నారు . రాబోవు ఏడాదిలో అందరూ కూడా కాబోయే ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అంతా ఆనందంగా సంక్రాంతి జరుపుకోవాలని ఆకాం క్షించారు. ఈ ఏడు హైంద వుల తొలి పండుగ సంక్రాంతి తో మనకున్న చెడు తొలగి పోవాలని కోరుకుంటూ ఈ "భోగి సంకల్పం" అందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ, పండుగ పర్వదిన శుభాకాంక్షలను తెలియజేసారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి లు అశ్వత్త రామప్ప, అరుణ ఆదినారాయణ , పార్లమెంటు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఉగ్ర నరశింహ, మాజీ మండల కన్వీనర్ రామాంజి నేయులు , మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, పార్టీ సీనియర్ సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాలు , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బుక్కపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మారుతి ప్రసాద్



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో ఆదివారం జర్నలిస్టుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బుక్కపట్నం ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవ ఎన్నిక జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా గంగిరెడ్డి సాక్షి , బత్యాల పవన్ కుమార్ విశాలాంధ్ర , గౌరవ సలహాదారులుగా వార్త వంశీ, షామీర్, శ్రీనివాసులు ప్రజాశక్తి, బుక్కపట్నం ప్రెస్ క్లబ్అధ్యక్షులుగా మారుతి ప్రసాద్ ఆంధ్రజ్యోతి, ఉపాధ్యక్షులు జీవన్ గణేష్ సూర్య, ప్రధాన కార్యదర్శి మాల్యవంతం మారుతి ప్రసాద్ రాజ్ న్యూస్ ట్రెజరర్ ప్రశాంత్ కుమార్ ఆంధ్రప్రభ , జాయింట్ సెక్రెటరీ విజయ రంగ గరుడ న్యూస్, కార్యవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి వైయస్సార్ టీవీ, గొర్ల రవికుమార్ సూర్య,రాజేష్ కుమార్ నిజ చైతన్య నాగరాజు టీవీ 8, సాయికుమార్ వార్త తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# పాత్రికేయులకు హెల్మెట్లు, స్వీట్స్ పంపిణీ



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలం లో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న పాత్రికేయులకు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎంజీ రెడ్డి ఆధ్వర్యం లో ఆదివారం హెల్మెట్లు, స్వీట్స్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆసుపత్రి అభి వృద్ధి కమిటీ డైరెక్టర్ వినోద్ కుమార్, వైసీపీ యువ నాయకులు రామ్ దేశాయ్ మాట్లా డుతూ నేటి సమాజం లో పాత్రికేయుల పాత్ర ఎంతో విలువైనదని తెలిపారు. నిరంతరం విధి నిర్వహణలో ప్రజా సమస్యలను తెలుసు కొనుటకు ప్రయాణం చేస్తూ ఉండటం వల్ల వారి శ్రేయస్సు కోరి ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎం.జి. రెడ్డి సహకారంతో హెల్మెట్లు అందజేయడం హర్షిం చదగ్గ విషయమనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సమర సింహా రెడ్డి, కార్తిక్, సాయి, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# నేడు, రేపు కరియమ్మ దేవతకు జ్యోతుల ఉత్సవం

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని హులికుంట పంచాయతీ కే గొల్లహట్టి గ్రామంలో సోమ, మంగళవారం కరియమ్మ దేవతకు జ్యోతుల ఉత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ తనయుడు వైస్సార్సీపీ నాయకుడు రవికుమార్ తెలిపారు. సోమవారం కర్ణాటక రాష్ట్రము శిర తాలూకా బేవినాహళ్లి గ్రామం లో వెలసిన కరియమ్మ అమ్మవారి ఉత్సవ దేవతను గ్రామం కు తీసుకు వచ్చి గ్రామం నడిబొడ్డున పట్టం ఉంచి ప్రత్యేక అలంకరణ తో విశేష పూజలు నిర్వహించానున్నారు. మంగళవారం మహిళలు భక్తి శ్రద్దలతో జ్యోతులను నిర్వహించ నున్నారు. అనంతరం గ్రామంలో ఊరేగింపు చేసి ప్రతి ఇంట ఉత్సవం లో విందు భోజనాల ఏర్పాటు తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు.



# పుట్టపర్తి టిడిపి టికెట్ వడ్డెర్లకు కేటాయించాలి : మల్లెల జయరాం

**నల్లమాడ, మేజర్ న్యూస్ :**
రానున్న 2024 ఎన్నికలలో తెలు గుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు వడ్డెరలో అధిక శాతం ఉన్న ప్రాంతాన్ని గుర్తించి వడ్డెర్లకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే టికెట్లు కేటాయిం చాలని ఉమ్మడి జిల్లాల వడ్డెర సంఘం నాయ కులు గత 15 రోజులు గా నల్లమాడ మండల వ్యాప్తంగా వడ్డెర కులస్తులను చైతన్య పరుస్తూ గ్రామ గ్రామాన పర్యటించి వడ్డెర కులస్తుల విద్య రాజకీయ రాజకీయ పరంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ వడ్డెర్ల సమస్యలను అడిగి తెలుసుకుంటూ పర్యటించినట్లు తెలి పారు. ఆదివారం ముగింపు సందర్భంగా ముగింపు సందర్భంగా వడ్డెర సంఘం నాయ కులతో కలిసి స్థానిక నాగలకట్ట వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వడ్డ ర్లు సామాజిక రాజకీ యపరంగా వెనుకబ డతానని గురవుతు న్నామని అలా కాకుండా చట్టసభలలో తమకు ప్రాతినిథ్యం కల్పిస్తే తమ వంతుగా వడ్డెర్ల సమస్యలపై గళం విప్పి తమ కులానికి న్యాయం చేసే విధంగా తాము కూడా ముందు ఉంటామ న్నారు. గత ఎన్నికల్లో



పుట్టపర్తి నియోజక వర్గంలో వడ్డెర్ల అత్య ధికంగా ఉన్న ప్రాంతం కాబట్టి వడ్డెర కులస్తు లకే టికెట్ కేటాయిం చాలని అనేకమార్లు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులకు విన్నవించడం జరిగిందని, అయితే ఎమ్మెల్యే టికెట్ కేటాయించ కుండా పల్లె రఘునాథ్ రెడ్డికి టికెట్ కేటాయించి ఆయనను గెలిపిం చుకొని రావాలని అధినాయ కుడు సూచిం చడంతో అప్పట్లో చంద్రబాబు నాయుడు సూచన పల్లె రఘునాథ్ రెడ్డిని పుట్టపర్తి నియోజక వర్గంలో గెలిపించి వడ్డెర్ల సత్తా చూపిం చడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే మా కులానికి ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయిస్తా మని మాట ఇవ్వడం తోనే తమ కులం ఆధ్వర్యంలో నాయ కులందరూ కలిసిక ట్టుగా పనిచేసి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచే యడం జరిగిందన్నారు. ఎన్నికల అనం తరం చంద్రబాబు నాయుడు గాని పల్లె రఘునాథ్ రెడ్డి గాని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు ఇప్పటికైనా పుట్టపర్తి నియోజకవర్గం టికెట్ వడ్డెర్లకి కేటాయించా లని వారి కోరారు. వడ్డెర్లకి 50 వేల కోట్ల మెజార్టీతో గెలిపించు కుని వడ్డెర్ల సత్తా ఏమిటో నిరూపిస్తా మని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీలు వడ్డెరల ను ఓటు బ్యాంకు వాడుకొని రాజకీయ పబ్బం గడుపుతున్నారు.తప్ప తమకు న్యా యం చేసిన దాఖలాలు లేవు అన్నారు తమ కులా నికి ఎవరు టికెట్ కేటా యిస్తే వారి గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో పల్లపు జయచంద్ర మోహన్, పల్లపు శ్రీరాములు , నారాయణ స్వామి, రామప్ప, చెన్నరా యుడు, వెంకటేశు , రమణ తదితరులు ఉన్నారు.

# దారుణహత్యకు గురైన కుటుంబానికి న్యాయం చేయాలి

## – న్యాయం చేయాలని శవంతో బైఠాయింపు





అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని దాదెం వారిపల్లి తాండాకు చెందిన వెంకటరమణ నాయక్ ఈనెల 7వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళ నకు గురై స్థానిక పోలీస్ స్టేషన్ లో అదే రోజు వెంకట రమణ నాయక్ కనప డుటలేదని పిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమో దు చేశారు. అయితే 13వ తేదీ శనివారం కర్ణాటక రాష్ట్రం మల్లే పల్లి సమీపంలోని అడవిలో వెంకటర మణ నాయక్ దారుణ హత్యకు సంఘటన వెలుగు చూసింది గురైన సంఘ టన వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు..మృతుడు వెంకటరమణ నాయక్ తోపాటు లోకోజుపల్లి గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యుడు బాబు,మరో ఇద్దరు వ్యక్తులు కలిసి వెంకట రమణ నాయక్ ను హత్య చేసి పెట్రోల్ పోసి కల్చివేసినట్లు ఆరోపించారు. విషయం తెలుసుకొ న్న ఆంధ్ర, కర్ణాటక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని హత్యపై ఆరా తీశారు. హత్యకు కారకుడైన బాబును కర్ణాటక లోని పాతపాళ్యం పోలీ సులు అరెస్ట్ చేశారు. వెంకటరమణ నాయక్ మృతదేహాన్ని పోస్టు మార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగిం చారు. బందువులు, కుటుంబ సభ్యులు, గిరిజన సంఘం నాయకులు మృతుని కుటుంబానికి న్యాయం చేసేవరకు అంత్యక్రి యలు చేయకూడదని దాదాపు మూడు గంట లు పాటు రోడ్డు పై బైటాయించి ఆందోళన చేశారు .ఈ సందర్భం గా గిరిజన సంఘం రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు మూడే ప్రసాద్ నాయక్ మాట్లా డుతూ మృతుని కుటుంబానికి హత్యచే సిన బాబు ఆస్తులను మృతుని కుటుంబ సభ్యులు పేర్లు పై రాయాలని అలాగే ప్రభుత్వం నుంచి హత్యకు గురైన గిరిజనలకు వచ్చే 8 లక్షల రూపాయలు వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు.అలాగే ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రకాల సదుపా యాలు రావాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్టీ కమీషన్ కు పిర్యాదు చేశామని రెండు మూడు రోజుల్లో భాదిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. చివరికి పెద్ద మనుషులు బందువులు సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. యస్ఐ బలరామయ్య ఎలాంటి ఘర్షణలు జరగకుండా బందో బస్తు నిర్వహించారు.

# సాగునీటి సాధనతోనే రాయలసీమ సమగ్రాభివృద్ధి..

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : రాయలసీమ ప్రాంత సమగ్రాభివృద్ధి సాగు నీటి సాధానతోనే సాధ్య మని, అందుకు అన్ని వర్గాలవారు నీళ్ళ అంశాలు, హక్కు లపై అవగాహన పెంపొందించుకోని పోరాటాలకు సిద్దం కావాలని కేంద్ర సాహి త్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డా.అప్పిరెడ్డి హరినా థరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణం లోని వేమన అధ్య యన అభివృద్ధి కేంద్రం సమన్వయకర్త చింతా శరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాయ లసీమ సాగునీటి సాధన సమితి అధ్య క్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి రాసిన "నీటి అవగాహనే రాయల సీమకు రక్ష" పుస్తక ఆవిష్కరణ చేశారు. శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాయల సీమ ప్రాంతానికి 400 వందల టి.యం.సి ల నికరజలాను కేటా యించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయు లు కె.వి రమణ, రామ కృష్ణ, వరదారెడ్డి, సుదర్శన్, మహేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన టిడిపి నాయకులు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కంది కుంట నారాయణమ్మ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం టీడీపీ మండల నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ఈ క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆటల పోటీల వలన మాన సిక ఉల్లాసం కలుగు తుందని, అలాగే యువ కులదరూ కలిసిమెలిసి ప్రశాంత మైన వాతావరణంలో ఆదుకోవాలని వారు తెలిపారు.ఈ టోర్న మెంట్ 3 రోజుల పాటు జరుగుతుందని కార్య నిర్వాహకులు దండే గంగశేఖర్ తెలిపారు. మొదటి మ్యాచ్ గోవిందరాజుల పల్లి, పి. కొత్తపల్లి జట్లు తలపడగా పి. కొత్తపల్లి జట్టు గెలుపొందింది. రెండవ మ్యాచ్ ఎదురుదొన, వంకమద్ది జట్లు తలపడగా వంకమద్ది గెలుపొందింది.మూడవ మ్యాచ్ క్రేజీ లెవెన్, గంగినాయుని పల్లి తలపడగా క్రేజీ లెవెన్ జట్టు విజయం సాధిం చినట్లు కార్యనిర్వా హకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, కేపి అంజినప్ప నాయు డు, దండే రవి, వంక మద్ది నరసింహులు, షేక్ అజ్మతుల్లా, నర సింహులు నాయుడు, మామిళ్ల బాలాజీ, యువకులు పాల్గొ న్నారు.



# కందికుంట ఆధ్వర్యంలో 70 కుటుంబాలు టీడీపీలో చేరిక



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని దళితవాడకు చెందిన 70 కుటుంబాలు కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్య ర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎస్సీ కాలనీ వాసుల తోపాటు పార్టీ శ్రేణులు బాన సంచాలతో డప్పులతో పూలతో ఘన స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జీ కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా నా రాజ కీయ జీవితం లో పేద, బడుగు బలహీన వర్గాల పార్టీ అయిన తెలుగుదేశం పార్టీని గెలిపించాలనే కోరిక యువతతో పాటు అన్ని వర్గాలలో ఉందనేది అర్థమవు తుందన్నారు. మనం చైతన్యవంతులమయ్యాం. పదిమందిని చైతన్యవం తులను చేసి 2024 ఎన్నికల్లో ఏర్పడే తెలుగుదేశం ప్రభుత్వంలో కదిరి నియోజకవర్గాన్ని భాగస్వామిని చేయడం మన బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. తెలుగు దేశం ప్రభుత్వంలో కదిరి భాగస్వా మ్యతే అభివృద్ధి ఏమిటో సంక్షేమం ఏమిటో చూపిస్తామ న్నారు. రాష్ట్రంలోనే కదిరిని మొదటి స్థానంలో అన్ని రంగాలలో నిలిపే బాధ్యత తీసుకుం టామన్నారు. మీ కష్టా లు చూస.. కన్నీళ్లు చూశా.. బాధలు చూసా.. ఐదు సంవత్స రములకు ఒకసారి అభ్యర్థిని మార్చి పబ్బం గ డుపుకోవా లనే ప్రతిపక్ష పార్టీ ఎత్తుగడను గమనించాలన్నారు. రాష్ట్రంలో ఎస్సీ లపై జరిగిన అరాచకాలు ఉదాహ రణకు మద్యంపై వీడియో వీడియో తీసిన యువకుడ్ని ఉదయాన్నే చంపివే సిన ఘటన చిత్తూరు జిల్లాలో జరిగింద న్నారు. డాక్టర్ సుధా కర్ ఇంకా చెప్పుకుం టూ పోతే అనేక సంఘ టనలు దళితు లపై జరిగాయని గుర్తు చేశారు. మన కష్టాలను తీర్చే నాయకులను ఎన్ను కోవాలన్నారు. అనం తరం యువ నాయకుడు కిషోర్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పలువురికి కంది కుంట వడ్డించి ప్రారం భించారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, రాజారెడ్డి, ఆనంద రెడ్డి మహిళా నాయకు రాలు సరోజమ్మ శోభారాణి, ఇందిరా మాజీ ఎంపీటీసీ బాలప్ప ఎస్సీ సెల్ నాయకులు చిన్నప్ప చంద్రప్ప రాజశేఖర్, వి రమణ, ఓబులేసు, కడపల ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మహబూబ్ బాషా దస్తగిరి, వాల్మీకి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

### కోడి పందేలు జరుగకుండా

## జిల్లాలో ప్రత్యేక నిఘా..

### – జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలో కోడి పందేలు, పేకాట, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేశామని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. పోలీస్ ఆజ్ఞలను అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. కోడి పందేలు ఆడినా లేదా ఆడుటకు బరులు(స్థలాలు) ఇచ్చినా, నిర్వహించినా, పాల్గొన్న వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతామన్నారు. గతంలో కోడిపందేలు నిర్వహించిన, ఆడిన వారిపై మరియు కోడికత్తుల తయారీదారులపై బైండోవర్ కేసులు నమోదు చేశాం అని అన్నారు. సంక్రాంతి పండుగను మంచి వాతావరణంలో, సంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకోవడం అనేది మన సంస్కృతి అని తెలిపారు.

### శేషయ్యగారిపల్లి తండాలో బాబు షూరిటీ..

## భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శేషయ్య గారి పల్లి తాండలో మాజీ మంత్రి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు బాబు శషూరిటి.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి న నాయకులు ఇదే పాదయాత్ర టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ చేసి గ్రామస్తులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ రేణుకా బాయి, తెలుగు రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొగాకు జాకీర్ అహ్మ ద్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడిశం రామాం జనేయులు, కొండే ఈశ్వరయ్య, యనమల గంగాధర్ , షానవాజ్, బిలే నాయక్, లక్ష్మీ రామ్ నాయక్, జయచంద్ర నాయక్, రమణి బాయి, శ్రీరాములు నాయక్, మనోహర్ నాయక్, నాయకులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

## జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు




అనంతపురం, మేజర్ న్యూస్ : నెహ్రూ యువ కేంద్ర అనంతపురం ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ , ప్రగతి పదం యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు – 2024 కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు , అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ " జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ సర్కిల్ నందు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా అహర్నిశలు శ్రమిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుళ్లను ఘనంగా సన్మానించడం జరిగింది. తదుపరి అనంతపురం అర్బన్ లింక్ రోడ్డు జాతీయ రహదారి నెంబర్ 42 నందు రోడ్డు నియమావళి పై పాటించవలసిన జాగ్రత్తల గురించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అలాగే రోడ్డుపై ప్రయాణించేటప్పుడు అతివేగాన్ని నిరోధించాలని ,ట్రాఫిక్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ద్విచక్రవాహాల్లో వెళ్లేటప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా వాడాలని కారు లో ప్రయాణించేట సమయంలో ప్రతి ఒక్కరూ సీటు బెల్టును ధరించి ప్రయాణించాలని . రోడ్డు ప్రయాణంలో ప్రభుత్వం నిబంధించిన షరతులను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని డ్రైవింగ్ చేస్తున్న ప్రతి సభ్యుడు డ్రైవింగ్ లైసెన్స్ ని తప్పకుండా పొందాలని తెలిపారు". ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి కీర్తి రాజేశ్వరి అర్ఫిన్ మరియు ప్రగతి పదం యూత్ అసోసియేషన్ కార్యదర్శి తుకారం గణేష్. జాతీయ యువ కార్యకర్తలు వెంకటేష్ సాయి రూబీ తదితరులు పాల్గొన్నారు.

## భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దు చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రైతులకు ప్రజలకు తీవ్ర అన్యాయం కలిగించే ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కూడేరు మండల కేంద్రంలో ఆదివారం భోగి మంటలలో జీవో నెంబర్ కాపీలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కురుగుంట మనోహర్,జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ అప్రజాస్వామిక చట్టాలు తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు,జీవో నెంబర్ 512 ను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు,దొంగల చేతికి ఇంటి తాళాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టాలు చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ఈ చట్టాలు రద్దయ్యేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి రమణ, నారాయణమ్మ,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్,మండల నాయకులు మల్లరాయుడు, పీరా, రామాంజనేయులు,నారాయణస్వామి, జ్యోతి,లక్ష్మి దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా ప్రజలకు

## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

### – ఇంటిల్లిపాది సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్ష

### – జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటిల్లిపాది సంతోషంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళ్లకుండా భోగి, మకర సంక్రాంతి, కనుమలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

# చిలకంను కలిసిన కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ ప్రసాద్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్‌తో పాటు పలువురు ధర్మవరంలోని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ యొక్క శుభాకాంక్షలు తెలియజేశారు. కదిరి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఇటీవలే భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిని కలవడం జరిగిందని ప్రసాద్ తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ సంయుక్తంగా వైఎస్సార్సీపీని చిత్తుచిత్తుగా ఓడిస్తామని వారు తెలిపారు. ఇందుకు కదిరి నియోజకవర్గం తరపున నిరంతరము మేము సైనికుల పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు.

**పండుగ శుభాకాంక్షలు తెలిపిన చిలకం మధుసూదన్ రెడ్డి :** రాష్ట్ర ప్రజలకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ కూడా సుఖశాంతులతో ఉండాలని, ఆ దేవుని ఆశీస్సులతో కుటుంబాలు మరింత జీవన అభివృద్ధి పొందాలని తెలిపారు. అదేవిధంగా గత నాలుగున్నర సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షాల మీద రాష్ట్ర ప్రజల మీద ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చి, దౌర్జన్యాలు, అరాచకాలు చేయడం దారుణమని, రాష్ట్ర ప్రజలందరూ కూడా గమనిస్తున్నారని, ఇప్పటికే రాష్ట్ర ప్రజలు జనసేన తెలుగుదేశం పార్టీకి పై మొగ్గు చూపుతున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి పరాజయం తప్పదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కదిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ సోదరులారా మేలుకోండి

**-మరోసారి వస్తున్నాడు మాయదారి మోసగాడు**

**ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఎస్సీ ఎస్టీలకు ఉపయోగపడే 27 పథకాలు రద్దుచేసి ఎస్సీ సోదరులతో చెలగాటలాడుతూ ఇబ్బందులు గురిచేస్తున్నాడని ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ ఎస్టీ సోదరులకు అనేక పథకాలు ప్రవేశపెట్టి 27 దళిత సంఘాలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెడితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు జగన్మోహన్ రెడ్డి మాత్రం అందరికీ ఎస్సీ సోదరులకు మోసం చేయడమే గాక మరోసారి మోసం చేయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని 125 అడుగులు శంకుస్థాపన చేస్తున్నాను దళితులకు, నేను చేసిన మంచి మరెవరు చేయలేదని కపట ప్రేమ చూపిస్తున్నాడు ఈ ముఖ్యమంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన, రాజ్యాంగాన్ని పక్కనపెట్టి తన తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసుకుని, దళితులను అనేక ఇబ్బందులు గురిచేసి ఎంతోమంది జీవితాలను నాశనం చేయడమే గాక మరలా ఇప్పుడు మోసం చేయడానికి ముందుకొస్తున్నారు. ఈసారి మనమందరం మేల్కొకపోతే ఎస్సీ ఎస్టీ చాటలను, కూడా తీసేస్తాడు ఇప్పటికైనా మేలుకొని మనమందరం ఎస్సీలకు ఎవరు మంచి చేస్తే వారికి కలిసికట్టుగా పోరాడి వారికే ఓటు వేస్తే మన జీవితాలు మన పిల్లల భవిష్యత్తు బాగుంటే మనం ఎవరి దగ్గరికి పోకుండా బ్రతకవచ్చు ఎప్పుడైనా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నిరుద్యోగ సమస్య లేకుండా ఉంటే అందరికీ బాగుంటుంది కానీ ఈ జగన్ రెడ్డి వచ్చిన తర్వాత ఎంతోమంది ఉద్యోగులను ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలకు చెందిన ఉద్యోగస్తులను చుట్టపు చూపుల వాడుకుని అధికారమంతా రెడ్డ చేతుల్లోనే పెట్టి పైకి మాత్రం ఎస్సీ ఎస్టీ తన సోదరులని మాయమాటలు చెబుతున్నారు. ఈ మాయదారి మోసగాడి మాటలు నమ్మి మరోసారి మోసపోకండి 2024 లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది ఎస్సీ ఎస్టీలకు పెద్దపీట వేస్తారని తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్

## రాష్ట ఉపాధ్యక్షులుగా ఎం.రాజు ఎంపిక



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా మాదిగలను సమన్వయం చేసుకొని ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా తన వంతు కృషి చేస్తానని, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఎం రాజు మాదిగ అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. తొలుత ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్. జే ప్రకాష్, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణ లకు ఎం. రాజు కృతజ్ఞతలు తెలిపారు. తన పట్ల నమ్మకం ఉంచి రాష్ట్రస్థాయి ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించి నందుకు మాదిగల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ఎస్సీలపై ఉన్నత స్థాయి వర్గాల దాడులను వ్యతిరేకిస్తూ తన వంతు పోరాటం చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో నేటికీ రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతుందని అలాంటి చర్యలను రూపుమాపడమే తన లక్ష్యమన్నారు. ప్రస్తుత పాలకులు మాదిగల పైనే ఎస్సీ యాక్ట్ ప్రయోగించి ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గపు చర్యగా విమర్శించారు. ఇలాంటి విధానాలను మాదిగలు ఐక్యంగా, సంఘటితంగా పోరాడి వాటిని నిర్మూలించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శిగా దురుదకుంట తిమ్మరాజు ఎంపికైనట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర, జిల్లా స్థాయి నుంచి ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ఎం. రాజు మాదిగకు తమ సంపూర్ణ మద్దతు, సహకారం అందించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్ జె ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## భూ హక్కుల చట్టం జీవో

## కాపీలు భోగి మంటలలో దగ్ధం

**- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవి రమణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భూ హక్కుల చట్టం-2022 జీవో కాపీలను భోగి పండుగ సందర్భంగా పట్టణంలోని గూడ్స్ షెడ్ కొట్టాల యందు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి రమణ ఆధ్వర్యంలో దగ్ధం చేస్తూ తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2022 భూ హక్కుల చట్టం అమలు జరిగితే రైతులు, ప్రజలు, కార్మికులు అనేక రకాల కష్టాలకు ఇబ్బందులకు గురి అవుతారని ప్రభుత్వం పై మండిపడ్డారు. అంతేకాకుండా రైతులు ఆ స్థలాలను అమ్ముకోవడానికి, కొనడానికి, వారి పిల్లలకు దానవిక్రయం చేయడానికి కూడా అవకాశం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూమి యొక్క ఆస్తులను అమ్ముకోవడానికి, కొనడానికి రిజిస్ట్రేషన్ అధికారి అనుమతి తప్పనిసరి ఉండాలని, ఒకవేళ టిఆర్వో అధికారి ఏమైనా అభ్యంతరాలు చెప్పగలిగితే, రైతులు, ప్రజలు వారి ఆస్తులపై పూర్తి హక్కు కోల్పోవడం జరుగుతుందని, తిరిగి ఆస్తులపై హక్కులు రావాలంటే హైకోర్టు అనుమతి తప్పనిసరి ఉండాలని తెలిపారు. అటవీ రక్షణ పేరుతో జీవోలు తీసుకురావడం జరుగుతోందని, దాని వలన రైతులు సాగు చేస్తున్న భూమిపై హక్కులు కోల్పోవడం జరుగుతోందని బాధని వ్యక్తం చేశారు. కాబట్టి రైతులకు, ప్రజలకు, కార్మికులకు ఉపయోగపడేటట్లు వారి జీవన విధానాలు మెరుగుపడేటట్లు జీవోలు ఉండాలే తప్ప, నష్టం కలిగించే విధంగా ఉంటే రాబోయే కాలంలో రైతులు, ప్రజలు, కార్మికులు తగిన విధంగా ప్రభుత్వాలకు గున పాటం చెపుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల జీవన అభివృద్ధికి తోడ్పడేలా దోహదపడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీరాములు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## భోగిమంటల్లో జీవోలను వేసి నిరసన తెలిపిన టిడిపి నాయకులు



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం తెదేపా కార్యాలయంలో మండల టిడిపి నాయకులు తెదేపా కార్యాలయంలో ప్రభుత్వం తెచ్చిన జీవోలను ఆదివారం భోగిమంటల్లో వేసి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన కొన్ని జీవోలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి .అందుకే భోగి సందర్భంగా జీవోలను తగలబెట్టి నిరసన తెలిపామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, టీడీపీ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు, రాప్తాడు టిఎన్టియుసిప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, రాప్తాడు అధ్యక్షుడు చితరంజన్, రైతు సంఘం అధ్యక్షుడు హక్కులప్ప, గుర్రం శ్రీనివాసులు, రఘు రాములు, సత్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్ రాజుకి అభినందనలు తెలియజేసిన ఎస్సీసెల్ జిల్లా అధికార ప్రతినిధి



**కనేకల్, మేజర్ న్యూస్ :** వైకాపా దుర్మార్గపు పాలన అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల పై దమనకాండను నిరశిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 25 పార్లమెంట్ నియోజకవర్గంల్లో ప్రతిఘటన సదస్సులు, దళిత సమరభేరి ర్యాలీలు, దళిత శంఖారావం, సమ్మేళనం, సభలు, చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర నిర్వహించారు. 47 కేసులు పెట్టినా అంకితభావంతో పార్టీని నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్తు రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులుగా ఐదు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఎమ్మెస్ రాజుకు ఎస్సీసెల్ జిల్లా అధికార ప్రతినిధి హనకనహళ్ అంజిబాబు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీడీపీతో సీట్లు సర్దుబాటు చేసుకుని ఎన్నికలలో పోటీ చేస్తాం

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ దేవర గుడి జగదీష్**




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సిపిఐ కార్యాలయం నందు ఆదివారం పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కామ్రేడ్ డి జగదీష్ మాట్లాడుతూ బిజెపిని ఓడించడానికి దేశంలో ఇండియా కూటమి ఏర్పాటు చేసిన తరహాలోనే రాష్ట్రంలో కూడా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సిపిఐ సిపిఎం జనసేన కాంగ్రెస్ పార్టీలను కలుపుకొని వైఎస్ఆర్ పార్టీని ఓడించడానికి బలమైన కూటమి ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల్చడానికి జగన్మోహన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ విమర్శించారు. టిడిపి నాయకత్వంలో ప్రతిపక్ష కూటమి ఏర్పడితే సిపిఐ పార్టీ కూడా అనంతపురం జిల్లాలో అనంతపురం పార్లమెంట్ స్థానానికి లేదా ఒక అసెంబ్లీకి పోటీ చేయాలని జిల్లా పార్టీ కార్యవర్గం నిర్ణయించి రాష్ట్ర పార్టీకి నివేదిక పంపిందని జగదీష్ తెలిపారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్ర స్వామి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి పి రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఇంటింటికి శ్రీరాముడు అక్షింతలు పంపిణీ



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని పెద్ద పేట గ్రామంలో ఆదివారం అయోధ్య రామాలయంలో పూజిత అక్షంతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. తొలుత స్థానిక హనుమంతరాయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు. రామాలయం విశిష్టత గొప్పదనాన్ని ప్రజలకు తెలియజేస్తూ ఫోటోలను అక్షింతలను అందజేశారు. చిన్నపిల్లల సైతం పాల్గొన్నారు. టిడిపి మండల కన్వీనర్ రుద్రం నాయుడు ఆధ్వర్యంలో అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## దళితులను దుర్భాషలాడిన వారిపై రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామంలోని సర్వేనెం. 41బి1,41బి3,41బి1బి లో పట్టాలు పొంది దళితులు గుడిసెలు వేసుకునేందుకు సిద్ధం చేసిన బండలను జెసిబి తో ధ్వంసం చేయించి, దళితులను దుర్భసలాడిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మాదన్న, వైసీపీ నాయకులు లింగమయ్య, శీన, టిడిపి నాయకుడు అర్జునప్ప ల పై ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ నాయకులు బీసీ ఆర్ దాస్ అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ పై సర్వే నెంబర్లలో దాదాపు 279 మంది దళిత నాయకులకు 2010లో అప్పటి అధికారుల పట్టాలిచ్చారనీ తెలిపారు. ఆర్ డి టి సహకారంతో ఇళ్ల పట్టాలు పొందిన దళితులు ఇళ్ల నిర్మాణాలకు చేసుకునేందుకు కోరగా బడ్జెట్ సమస్య ఉందని ఆర్ డి టి సంస్థ వారు చెప్పడంతో దళితులు ఇళ్ల నిర్మాణాలు చేసుకోలేక ఆలస్యమైందన్నారు. అయితే 2021లో కొందరికి కబ్జాదారులకు ఆ ఇండ్ల స్థలాలపై కన్ను పడి, దళితులకు ఇచ్చిన పట్టాలు క్యాన్సిల్ చేయించి, ఆ స్థలంలో రియల్ ఎస్టేట్ వెంచర్ వేసుకొని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే దళితులు అక్కడ ఇటీవల దళితులు ఆ స్థలంలో గుడిసెలు వేసేందుకు ప్రయత్నించగా టిడిపి ,వైసిపి నాయకులు చొరబడి రియల్ ఎస్టేట్ వ్యాపారుల తో కలసి దళితులను దుర్భాషలాడి, ఇక్కడి నుంచి ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరింపులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై ఇంత వివక్ష ,వేధింపులకు గురిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బి సి ఆర్ దాస్ కోరారు.

## సిపిఐ (ఎంఎల్ )సీనియర్ నాయకులు కామ్రేడ్ పెద్దన్న మృతికి నివాళి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :సీపీఐ(ఎంఎల్) సీనియర్ నాయకులు కామ్రేడ్ సి. పెద్దన్న అనారోగ్యంతో ఆదివారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న ప్రముఖ న్యాయవాది ఐదుకల్లు రవీంద్రనాథ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణ స్వామి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డిలు ఆదివారం నగరంలో పెద్దన్న భౌతిక యానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. సీనియర్ నాయకుడను కోల్పోవడం చాలా బాధాకరమని, ఆయన మృతి వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి వి కె కృష్ణుడు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.



## లారీ బోల్తా తృటిలో తప్పిన ప్రమాదం

మడకశిర మేజర్ న్యూస్ : ఎదురుగా వస్తున్న వాహనాన్ని దప్పించ బోయే , యాదృచ్ఛికంగా జరిగిందో కానీ మొత్తం మీద లారీ బోల్తా పడిన సంఘటన మడ కశిర నగర పంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది . ఇందుకు సంబంధించి వివరాలు .ఆదివారం ఉదయం లారీ వేరుశెనగ పొట్టుతో ఎక్కడి నుంచి వచ్చిందో కానీ మడకశిర మీదుగా కర్ణాటక రాష్ట్రం జిల్లా కేంద్రం తుమకూరుకు పట్టణంకు ఆనుకొని బైపాసు రోడ్డు మీదుగా వెళ్తూ అదుపు తప్పి బోల్తా పడింది. కాగా ప్రమాదం అయితే జరిగింది కానీ మొత్తం మీద ప్రాణం త్రుటిలోతప్పింది .ప్రమాదానికి సంబంధించిన లారీ వేరుశనగ పొట్టుతో ఎక్కడి నుంచి వచ్చింది ,ఎక్కడికి వెళ్తూతున్నది అన్న వివరాలు పోలీసులు దర్యాప్తులో తేలాల్సి ఉంది .



# అరకొర చెల్లింపులకు ఆందోళన ఆగదు : యుటిఎఫ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించే వరకు తమ పోరాటం ఆగదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య హెచ్చరించారు. ఆదివారం ఉదయం అనంతపురము పట్టణంలో ఉన్న జిల్లా యుటిఎఫ్ ఆఫీస్ నందు భోగి పండుగను పురస్కరించుకొని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ అప్రజాస్వామిక, అహంకారపూరిత, నిరంకుశ వైఖరులను భోగిమంటల్లో దగ్ధం చేస్తూ వినూత్నంగా నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల అండ దండలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ఉద్యోగుల పట్ల అప్రజాస్వామికంగా, అహంకారపూరితంగా, నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము అధికారంలోకొస్తే ఉద్యోగుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగుల అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఈ నాలుగున్నరేళ్ళ కాలంలో ఉద్యోగులను అన్ని రకాలుగా వంచించారన్నారు. పెండింగ్లో ఉన్న డిఏలను విడుదల చేయాలని, ఉద్యోగుల అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో తమ పోరాటం మరింత తీవ్రతరమవుతుందని ఆయన హెచ్చరించారు. బకాయిలతో



పాటు పిఆర్సీ, మధ్యంతర భృతి సాధన కోసం జనవరి 19వ తేదీ పట్టణ, తాలూకా కేంద్రాలలో, 24వ తేదీ జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు, జనవరి 31 నుండి ఫిబ్రవరి 3 వరకు జిల్లా కేంద్రంలో రిలే దీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రమణయ్య సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్ నాగేంద్ర నారపరెడ్డి నరసింహారెడ్డి వివిధ మండలాల నాయకులు శేషప్ప కొండప్ప శ్రీనివాసులు వెంకటనా యుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన రాష్ట్ర నాయకులు భవాని రవికుమార్‌కు సన్మానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ ను జనసేన పార్టీ కదిరి నియోజకవర్గానికి చెందిన నాయకులు ఆదివారం భవాని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కదిరి ఇంచార్జ్.. భైరవ ప్రసాద్, కొమ్మినేని చిన్నపరెడ్డి, గవ్వల శ్రీనివాసులు, బ్లూ మూన్ ఇన్స్టిట్యూట్ మంచి శివ శంకర్గారు, కాకర్ల రామ చంద్ర లు శాలువా కప్పి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భవాని రవికుమార్ మాట్లాడుతూ... జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క జన సైనికుడు రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించేందుకు కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం పాటుపడే ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత



స్థానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అను ప్రసాద్, చక్క రమణ, అంజి బాబు, కదిరి నియోజక వర్గం మండల నాయకులు , పట్టణ కమిటీ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.